RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. • సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

Dr. RAHUL KUMAR 9989834020

K. Naveen Kumar 94406 53413

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 74 | పేజీలు : 08 | ఆదివారం | 22-03-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.



2

## రోహిత్ రెడ్డికి మరో షాక్

తెలంగాణలో సంచలనంగా మారిన రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసు

ఫామ్‌హౌస్, విలాసవంతమైన వాహనాలు సీజ్

ఫామ్‌హౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్టు గుర్తించిన అధికారులు



## నతాంజ్ అణుకేంద్రంపై మరోసారి దాడి

రేడియో ధార్మిక పదార్థాలు లీక్ కాలేదని వెల్లడి

పరిసర ప్రాంతాల నివాసితులకు ప్రమాదం జరగలేదన్న స్థానిక మీడియా

నతాంజ్ అణుశుద్ధి కర్మాగారంపై దాడిని ఖండించిన ఇరాన్

2



2

## మీ ఓటు హక్కును దొంగిలించనివ్వను

రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న మమత.. బీజేపీపై తీవ్ర వ్యాఖ్యలు

ఓటర్ల సవరణ పేరుతో మైనార్టీల ఓటు హక్కును కేంద్రంలోని బీజేపీ కాలరాస్తోందన్న మమత

మీ ఓటు హక్కును దొంగిలించనివ్వనని వ్యాఖ్య

పౌరుల హక్కులను కాపాడేందుకు చివరి రక్తపు బొట్టు వరకు పోరాడతానన్న మమత

## ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్

పశ్చిమాసియా యుద్ధంపై కీలక చర్చ

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ

ఈద్, నౌరూజ్ పండుగల సందర్భంగా శుభాకాంక్షల వెల్లడి

పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం నెలకొనాలని ఆకాంక్ష

మౌలిక సదుపాయాలపై దాడులను తీవ్రంగా ఖండించిన భారత్

నౌకాయాన స్వేచ్ఛ, రవాణా మార్గాల భద్రతపై నొక్కిచెప్పిన మోదీ



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం ఉగ్రరూపం దాల్చుతున్న తరుణంలో భారత ప్రధాని నరేంద్ర

## అరగ్యారంటీ కూడా... ఇప్పటివరకు అమలు కాలేదు

బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం

ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చ

గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ ప్రవేశపెట్టనున్నామని వెల్లడి



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయిందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం అయ్యారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారని, అభయహస్తం అనే దస్త్రంపై రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని

## ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

సిద్దిపేట అభివృద్ధికి నిధులు రద్దు చేశారని ఆరోపణ

రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన నేపథ్యంలో బహిరంగ లేఖ

బీఆర్ఎస్ హయాంలో మంజూరై, కాంగ్రెస్ వచ్చాక రద్దైన పనులు అంటూ జాబితా విడుదల

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సిద్దిపేట అభివృద్ధికి నిధులు రద్దు చేశారని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.





2

## దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి ముప్పు?

స్పీకర్ తీర్పుపై హైకోర్టులో బీజేపీ సవాల్

తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తున్న పార్టీ ఫిరాయింపుల అంశం


ఇటీవల దానం సహా అందరికీ క్లీన్ చిట్ ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్

స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేసిన ఏలేటిమహేశ్వర్ రెడ్డి

దానంపై అనర్హత వేటు వేయాలని కోర్టును కోరిన ఏలేటి

పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టే అవకాశం

## హర్మూజ్ జలసంధిని తెరవండి



అరబ్ దేశాలపై దాడులను నిలిపివేయాలని విజ్ఞప్తి

2

హర్మూజ్ జలసంధిని తెరవాలన్న 22 దేశాలు

అదే సమయంలో వాణిజ్య నౌకలు, మౌలిక సదుపాయాలపై దాడులపై ఆగ్రహం

## శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడటమే మా ప్రధాన లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం

## కేరళలో మరోసారి షిగెల్లా కలకలం

2మందికి పాజిటివ్-ఒక చిన్నారి మృతి!

షిగెల్లా కేసులు పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన

తాజాగా 12 మందికి వైరస్ సోకినట్టు వెల్లడి

ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ అప్రమత్తం నివారణ చర్యలు ముమ్మరం

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

కేరళలోని కోజికోడ్ జిల్లాలో షిగెల్లా వ్యాధి కలకలం రేపుతోంది. పెరువయల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎరంజికల్ ప్రాంతంలో తాజాగా మరో 12 మందికి షిగెల్లా సోకినట్లు నిర్ధరణ కావడంతో స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే కొద్ది రోజుల క్రితం నలుగురికి ఈ వ్యాధి నిర్ధరణ కాగా, వారిలో ఒక చిన్నారి మృతి చెందడం పరిస్థితిని మరింత తీవ్రమయ్యేలా చేసింది. తాజాగా నమోదైన కేసులతో మొత్తం బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆరోగ్య శాఖ తెలిపిన వివరాల ప్రకారం, కొత్తగా పాజిటివ్ వచ్చిన వారిలో చాలా మంది ఇప్పటికే బాధితులైన వారి కుటుంబ సభ్యులే. దీంతో వ్యాధి ఒకే ప్రాంతంలో వేగంగా వ్యాప్తి చెందుతున్నట్టు అధికారులు భావిస్తున్నారు. ఇదే నేపథ్యంలో ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ యంత్రాంగం అప్రమత్తమై విస్తృత స్థాయిలో నివారణ చర్యలు

## దాడులు మరింత తీవ్రం చేస్తాం


ఇజ్రాయెల్ రక్షణ మంత్రి

యుద్ధం లక్ష్యాలను సాధించేవరకు ఆపేది లేదని స్పష్టీకరణ

2

ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త వైమానిక దాడులు ఉధృతం చేస్తామన్న కాట్జ్

ఆ దేశ పాలనా యంత్రాంగం, కమాండర్లను లక్ష్యంగా చేసుకుంటామని వెల్లడి



## రోహిత్ రెడ్డికి

# మరో షాక్

మొదటి పేజీ రువాయి

పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ పార్టీ ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్ ఫామ్‌హౌస్‌పై పోలీసులు జరిపిన మెరుపు దాడిలో డ్రగ్స్ కోణంతో పాటు భూ అక్రమాల వ్యవహారం కూడా బయటపడింది. డ్రగ్స్ కార్యకలాపాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అక్కడ ఉన్న విలాసవంతమైన వాహనాలను కూడా అదుపులోకి తీసుకున్నారు.ఈ క్రమంలో ఫామ్ హౌస్ ఉన్న అసైన్డ్ భూమి వివాదం తెరపైకి వచ్చింది. సుమారు 2.20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ఫామ్‌హౌస్‌ను నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి పేరుతో 2006లో ఈ భూమి రిజిస్ట్రేషన్ అయినట్టు రికార్డుల్లో ఉంది. అయితే, భూభారతి రికార్డుల ప్రకారం ఇది 'జంగయ్య' అనే వ్యక్తి పేరు మీద ఉండటం గమనార్హం. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని విక్రయించడం లేదా రిజిస్ట్రేషన్ చేయడం చట్టవిరుద్ధం. ఈ నేపథ్యంలో... అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది? ఇందులో అధికారుల పాత్ర ఏంటి? అనే అంశాలపై సిట్, రెవెన్యూ విభాగం లోతుగా విచారిస్తున్నాయి.

## నతాంజ్ అణుకేంద్రంపై

# మరోసారి దాడి

మొదటి పేజీ రువాయి

ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ మరోసారి దాడులు చేశాయి. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. అణుశుద్ధి కేంద్రంపై వైమానిక దాడులు జరిగాయని తస్నిమ్ వార్తా సంస్థ తెలిపింది. అయితే రేడియా ధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల నివాసితులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని పేర్కొంది.నతాంజ్ అణుశుద్ధి కర్మాగారంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఇరాన్ అణు ఇంధన సంస్థ ఖండించింది. నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దాడులు అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది.తాము జరిపిన దాడులతో ఇరాన్‌కు భారీ నష్టం జరిగిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజామిన్ నెతన్యాహూ ప్రకటించారు. ఈ నెల ప్రారంభంలో కూడా నతాంజ్ అణుశు ద్ధి కర్మాగారంపై ఒకసారి దాడి జరిగి

## మీ ఓటు హక్కును

# దొంగిలించనివ్వను

మొదటి పేజీ రువాయి

పవిత్ర రంజాన్ పర్వదినం వేళ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజకీయ ప్రకంపనలు సృష్టించారు. ఈద్ ప్రార్థనల్లో పాల్గొన్న ఆమె, ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటర్ల జాబితా సవరణ పేరుతో మైనార్టీల ఓటు హక్కును కాలరాస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని ఆరోపించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని, ముఖ్యంగా మైనార్టీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనే ఈ తొలగింపులు జరిగాయని ఆమె పేర్కొన్నారు. "మోదీ కానీ, బీజేపీ కానీ మీ ఓటు హక్కును దొంగిలించనివ్వను. ప్రజాస్వామ్యాన్ని, పౌరుల హక్కులను కాపాడేందుకు చివరి రక్తపు బొట్టు వరకు పోరాడతాను" అని ఆమె అన్నారు.ఓటర్ల జాబితా సవరణ విషయంలో ఇప్పటికే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం మధ్య ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తోంది. వెరిఫికేషన్ సాకుతో అర్హులైన వారిని జాబితా నుంచి తొలగించడం ద్వారా బీజేపీకి లబ్ధి చేకూర్చాలని చూస్తున్నారంటూ ఎన్నికల సంఘంపై మమత విమర్శలు గుప్పిస్తున్నారు. బెంగాల్‌ను టార్గెట్ చేసి, రాష్ట్రాన్ని విభజించాలని చూస్తున్న వారు 'నరకానికి' వెళతారంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు."హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు ఇక్కడ అన్నదమ్ముల్లా కలిసి జీవిస్తారు. ఈ సామాజిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని చూస్తే ఊరుకోం" అని మమత స్పష్టం చేశారు. బెంగాల్ అస్తిత్వాన్ని దెబ్బతీసే శక్తులకు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.

# దాడులు మరింత తీవ్రం చేస్తాం

మొదటి పేజీ రువాయి

ఇరాన్‌పై వచ్చేవారం దాడులు మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త వైమానిక దాడులు ఉద్ధృతం చేస్తామని కాట్జ్ తెలిపినట్లుగా ఇజ్రాయెల్ పత్రిక ఒకటి తెలిపింది. ఇరాన్ పాలకులు, ఆ దేశానికి ఆదాయవనరుగా ఉన్న మౌలిక సదుపాయాలపై తమ రెండు దేశాలు జరిపే దాడులు మరింత పెరుగుతాయని అన్నారు.ఈ యుద్ధం లక్ష్యాలను సాధించేవరకు ఆపేది లేదని కాట్జ్ స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ భద్రతకు, అమెరికా ప్రయోజనాలకు పొంచి ఉన్న ముప్పు తొలగిపోయే వరకు ఆ దేశ పాలనా యంత్రాంగం, కమాండర్లు, వ్యూహాత్మక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టం చేశారు.ఇరాన్‌పై క్రమంగా సైనిక చర్యను తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ మంత్రి నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఇరాన్ నుంచి అణుముప్పును తొలగించడం, దాని సైనిక సామర్థ్యాలను దెబ్బతీయడం, ఆ దేశ ప్రజలకు స్వేచ్ఛను కల్పించడమే తమ ముందున్న లక్ష్యాలని అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ అన్నారు.

## అరగ్యారంటీ కూడా...

# ఇప్పటివరకు అమలు కాలేదు

మొదటి పేజీ రువాయి

చెప్పించారని, ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టనున్నామని ప్రకటించారు. వచ్చే శుక్రవారం నాడు శాసనసభలో తాము ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించామని, తాము సభలో బిల్లు ప్రవేశపెట్టేలా అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నామని అన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే అయినందున ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు.మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారని, వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పింఛను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామన్నారని, వెంటనే పెంచాలని అన్నారు. విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు ఇస్తామన్నారని, వెంటనే ఇవ్వాలని, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామన్నారని, అదీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము పెట్టే బిల్లు పాస్ అయితే హామీలన్నీ చట్ట ప్రకారంగా అమలవుతాయని స్పష్టం చేశారు. తాము పెట్టే బిల్లుకు మద్దతు ఇవ్వాలని ప్రజలు వారి ఎమ్మెల్యేలపై ఒత్తిడి తేవాలని కోరారు.

# ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

మొదటి పేజీ రువాయి

సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈనేపథ్యంలో ఆయన పలు ప్రశ్నలతో బహిరంగ లేఖ రాశారు.సిద్దిపేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం తాము చేస్తే శిలాఫలకం మీది ఎందుకని ప్రశ్నించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రావడానికికంటే ముందు జిల్లాకు రద్దు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1,070 కోట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని, మూడుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 27 నెలల తర్వాత సిద్దిపేటకు వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట నియోజకవర్గం లేదన్నట్లుగా ఇన్నాళ్లు వ్యవహరించారని విమర్శించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం పేరిట సిద్దిపేటలో అడుగుపెడుతున్న ముఖ్యమంత్రికి తాను పలు ప్రశ్నలు సంధించదలుచుకున్నానని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలమే ఈ పామాయిల్ ఫ్యాక్టరీ అని పేర్కొన్నారు. కానీ అదే కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వాళ్లు కూలేశ్వరంగా అభివర్ణించారని మండిపడ్డారు. ఇక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన కృషి ఫలితమే అన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటు, పామాయిల్ తోటల సాగులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. 2021 జూన్ 5న తొలి పామాయిల్ మొక్కను నాటింది తానేనని వెల్లడించారు.2022 జనవరి 12వ తేదీన 62 ఎకరాల భూమి కేటాయించి, మార్చి 4న భూమికి ఫెన్సింగ్ పనులు మరియు స్టోరేజ్ వాటర్ రిజర్వాయర్‌ను ప్రారంభించామని తెలిపారు 2023 ఏప్రిల్ 4న ఫ్యాక్టరీకి పునాదిరాయి వేసి పనులు ప్రారంభించామని అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాత్ర కొండంత అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం పాత్ర గోరంత కూడా లేదని అన్నారు.ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1,070 కోట్ల నిధులను అర్ధాంతరంగా రద్దు చేశారని ఆరోపించారు. నిధులను రద్దు చేయడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అధికారిక పర్యటన చేస్తున్నందున, ఆ నిధులన్నీ తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో 22 వేల మందికి పైగా రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు. రూ.170 కోట్ల మేర రైతు భరోసా నిధులు రాలేదని, వాటిని రేపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ హయాంలో మంజూరై, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రద్దయి ఆగిపోయిన పనుల జాబితాను ఆయన పేర్కొన్నారు. రంగనాయకసాగర్ టూరిజం, కోమటిచెరువు శిల్పారామం, సిద్దిపేట నియోజకవర్గ ఔటర్ రింగు రోడ్డు, తోర్నాలలో బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల, మిట్టపల్లిలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల భవనం, సిద్దిపేటలో క్రీడాకారుల కోసం స్పోర్ట్స్ హబ్, టు టౌన్ పోలీస్‌స్టేషన్ భవనం, త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ భవనం, సిద్దిపేట–ఇల్లంతకుంట ఫోర్‌లేన్ రోడ్డు, సిద్దిపేట–కిష్టాపూర్ రహదారి, సిద్దిపేటలో మల్టీపర్పస్ ఆడిటోరియం, సిద్దిపేట బ్లాక్ ఆఫీస్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ ఆగిపోయాయని అన్నారు.

## దానం నాగేందర్ ఎమ్మెల్యే

# పదవికి ముప్పు?

మొదటి పేజీ రువాయి

తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల పర్వం ఇప్పుడు న్యాయస్థానానికి చేరింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని తన పిటిషన్ లో ఆయన కోర్టును కోరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విషయాన్ని ఏలేటి తన పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, మరో పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయడం పక్కాగా ఫిరాయింపు కిందికే వస్తుందని ఆయన పేర్కొన్నారు.నామినేషన్ పత్రాలనే ఆధారంగా తీసుకుని దానం నాగేందర్‌పై తక్షణమే అనర్హత వేటు వేయాలని ఏలేటి డిమాండ్ చేశారు. అంతేకాకుండా, పార్టీ మారినప్పటి నుంచి ఆయన ఎమ్మెల్యేగా పొందుతున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించింది. దీనిపై సోమవారం విచారణ చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు దగ్గరైన నేపథ్యంలో, దానం నాగేందర్ కేసులో హైకోర్టు ఇచ్చే తీర్పు మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్తును కూడా శాసించే అవకాశం ఉంది.

## శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడటమే మా ప్రధాన లక్ష్యం

మొదటి పేజీ రువాయి

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడటం, భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమలలో శనివారం ఆయన టీటీడీ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, భక్తుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనేలా, పారదర్శకమైన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలు అందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు.

సాంకేతికతతో సామాన్యులకు పెద్దపీట

సామాన్య భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ సహాయంతో భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించి, వారికి సులభంగా, త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించాలని ఆదేశించారు. ఇది భక్తులపై మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, దర్శన ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఇరాన్ అధ్యక్షుడికి

# ప్రధాని మోదీ ఫోన్

మొదటి పేజీ రువాయి

మోదీ, ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియన్‌తో మరోసారి ఫోన్‌లో సంభాషించారు. శనివారం జరిగిన ఈ ఫోన్ కాల్‌లో మోదీ ఇరాన్ ప్రజలకు ఈద్, నౌరూజ్ (పర్షియన్ నూతన సంవత్సరం) పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు నేతలు ప్రాంతీయ భద్రత, స్థిరత్వంపై కీలక అంశాలను చర్చించుకున్నారు. ఇజ్రాయెల్, అమెరికాతో ఇరాన్ ఘర్షణ పూరిత వాతావరణంలో ఉన్న నేపథ్యంలో ఈ సంభాషణకు దౌత్యపరంగా ప్రాధాన్యత ఏర్పడింది.ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతా ద్వారా పంచుకున్నారు. "ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియన్‌తో మాట్లాడాను. ఈద్, నౌరూజ్ శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ పండుగల సమయం పశ్చిమాసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించాం" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఇరువురు నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ చర్చల సందర్భంగా, పశ్చిమాసియాలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు ప్రాంతీయ స్థిరత్వానికే కాకుండా, ప్రపంచ సరఫరా గొలుసులకు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, అంతర్జాతీయ వాణిజ్యానికి జీవనాడి అయిన నౌకాయాన స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం కలగకూడదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా, హర్మూజ్ జలసంధి వంటి కీలకమైన షిప్పింగ్ మార్గాలు ఎల్లప్పుడూ తెరిచి ఉండి, సురక్షితంగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరుల భద్రత, సంక్షేమానికి ఇరాన్ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో తమ పౌరుల భద్రతకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సందేశాన్ని ఇది పరోక్షంగా తెలియజేసింది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరతలను నెలకొల్పేందుకు భారత్ చేస్తున్న దౌత్య ప్రయత్నాల్లో ఇదొక ముఖ్యమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు. వివాదాల పరిష్కారానికి చర్చలే సరైన మార్గమని భారత్ మరోసారి తన వైఖరిని స్పష్టం చేసినట్లయింది.ఇదిలా ఉండగా, మార్చి 12న జరిగిన తొలి ఫోన్ సంభాషణలో కూడా ప్రధాని మోదీ పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, పౌరుల మరణాలు, మౌలిక సదుపాయాల విధ్వంసంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలన్నది భారత్ స్థిరమైన వైఖరి అని ఆయన స్పష్టం చేశారు. సరుకు రవాణా, ఇంధన సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే భారత ఆర్థిక వ్యవస్థపై, ప్రాంతీయ స్థిరత్వంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

# కేరళలో మరోసారి షిగెల్లా కలకలం

మొదటి పేజీ రువాయి

చేపట్టింది. ఎరంజికల్, పూవట్టుపరంబ ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించేందుకు మెడికల్ టీంలు ఇంటింటికీ వెళ్లి పరిశీలనలు నిర్వహిస్తున్నాయి. లక్షణాలు కనిపిస్తున్న వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే మరికొంతమంది అనుమానితులను ఆసుపత్రుల్లో చేర్చి, వారి నమూనాలను సేకరించి పరీక్షలు చేస్తున్నారు.వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో ఇంటింటికీ బావుల క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టారు. తాగునీటి వనరులను శుభ్రపరిచే పనులు వేగవంతం చేశారు. అదనంగా, ఆహార భద్రతా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. పరిశుభ్రత లేని పరిస్థితుల్లో పనిచేస్తున్న మూడు ఆహార దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన ఆహారం, తాగునీరు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.ఈ పరిస్థితిపై పెరువయల్ గ్రామపంచాయతీ అధ్యక్షుడు ఆర్‌వీ జాఫర్ స్పందిస్తూ, షిగెల్లా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. ఈద్ రోజున కూడా ఆరోగ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లతో కలిసి సమావేశమై చర్యలను సమీక్షించినట్టు చెప్పారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో కూడా క్లోరినేషన్ పూర్తి చేసినట్టు వెల్లడించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై వివరాలు అందిస్తున్నారు. జ్వరము, విరేచనాలు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.ఇదిలా ఉండగా, వ్యాధి వ్యాప్తికి అసలు కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ముఖ్యంగా తాగునీటి వనరుల నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పిల్లలు కూడా బాధితుల్లో ఉండటంతో ఆరోగ్య శాఖ మరింత జాగ్రత్తలు తీసుకుంటోంది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేసి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులను వెంటనే ఆసుపత్రులకు తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం చేపట్టిన చర్యలతో వ్యాధి వ్యాప్తిని త్వరలోనే అదుపులోకి తీసుకురాగలమనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, పరిశుభ్రత పాటిస్తే షిగెల్లా వ్యాధిని సమర్థంగా నివారించవచ్చని ఆరోగ్య శాఖ సూచిస్తోంది.

**షిగెల్లా అంటే ఏంటి అసలు?**

షిగెల్లా అనేది బాక్టీరియా (సూక్ష్మక్రిములు) వల్ల కలిగే ఒక రకమైన అంటువ్యాధి, దీనిని షిగెల్లోసిస్ అని కూడా పిలుస్తారు. ఇది ప్రధానంగా జీర్ణవ్యవస్థను, ముఖ్యంగా ప్రేగులను ప్రభావితం చేస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ గురించి కొన్ని ముఖ్యమైన **విషయాలు.**

**ఎలా వ్యాపిస్తుంది?:** ఇది చాలా వేగంగా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం లేదా నీరు తీసుకోవడం ద్వారా, లేదా ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తిని తాకడం ద్వారా ఇది సంక్రమిస్తుంది.

**ప్రధాన లక్షణాలు:** విరేచనాలు (తరచుగా రక్తంతో కూడినవి), కడుపు నొప్పి, జ్వరం, మరియు వాంతులు వంటివి దీని ముఖ్య **లక్షణాలు:**

**ఎవరికి ప్రమాదం?:** ఇది ఏ వయసు వారికైనా రావచ్చు, కానీ సాధారణంగా 5 ఏళ్లలోపు పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది.

**ముందస్తు జాగ్రత్తలు:** చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం మరియు నీటిని తీసుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చు.

# హర్మ్యూజ్ జలసంధిని తెరవండి

మొదటి పేజీ రువాయి

అరబ్ దేశాలపై దాడులను నిలిపివేసి, హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని యూకే, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, యూఏఈ, బహ్రెయిన్ సహా 22 దేశాలు ఇరాన్‌కు విజ్ఞప్తి చేశాయి. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం 22వ రోజుకు చేరిన విషయం తెలిసిందే. దాడులు, ప్రతిదాడులు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఇరాన్ అరబ్ దేశాల్లోని అమెరికా సదుపాయాలపై వైమానిక, డ్రోన్ దాడులు చేస్తోంది.ఈ క్రమంలో 22 దేశాలు కలిసి ఇరాన్‌కు విజ్ఞప్తి చేశాయి. మరోవైపు వాణిజ్య నౌకలు, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఈ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇరాన్ చర్యలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఈ దేశాలు సంయుక్త ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశాయి.

డిగో గార్సియాపై దాడి.. తీవ్రంగా స్పందించిన బ్రిటన్

హిందూ మహాసముద్రంలోని డిగో గార్సియా ద్వీపంలో ఉన్న యూఎస్–యూకే సైనిక స్థావరం లక్ష్యంగా ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడింది. ఈ దాడిని బ్రిటన్ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ దాడులు దుస్సాహసంగా అభివర్ణించింది. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు, హర్మూజ్ జలసంధి మూసివేత వంటివి తమ ప్రయోజనాలకు, తమ మిత్రదేశాలకు ముప్పుగా బ్రిటన్ రక్షణ శాఖ తెలిపింది.

## హత్యకు గురైన ఆత్రం సమ్మక్క కుటుంబాన్ని
# పరామర్శించిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం కొండపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన ఆత్రం సమ్మక్క కుటుంబాన్ని సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులు ఎవ్వరైనా వదిలిపెట్టేది లేదని ఇప్పటికే ఒక వ్యక్తిని రిమాండ్ చేయడం జరిగిందని, ఈ హత్యలో పాత్ర ఉన్నావారందరిని చట్టం ముందు నిలబెడుతామని తెలిపారు. సమ్మక్క కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, వారికి ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామాల్లో కక్షలు కార్పణ్యాలను పెంచుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుకిడే రాజేశ్వర్, సర్పంచ్లు అన్నం గణపతి, చప్పిడి రవీందర్, భాజపా నాయకులు ఘనపురం నగేష్, సిరిపురం భీమయ్య, అనంత్ రావు, కారు చంద్రు, రౌతు భుజంగ్ రావు, అలిశెట్టి ప్రసాద్, పల్లెం పురుషోత్తం, బందరికంటి శేఖర్, ప్రభాకర్, రమేష్, బద్ధి శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఒకరోజు అధికారులుగా మారిన విద్యార్థులు,
# ప్రత్యేక ఆకర్షణగా స్వయంపాలన దినోత్సవం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, నారాయణఖేడ్ :**
నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు, బాధ్యతాయుత భావనను అలవర్చేందుకు ప్రత్యేకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఒక రోజు పాటు ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు వంటి కీలక బాధ్యతలను స్వీకరించారు. కొంతమంది విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించగా, మరికొందరు మండల, జిల్లా స్థాయి విద్యాధికారుల పాత్రలను పోషించారు. ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతులను నిర్వహిస్తూ పాఠాలు బోధించారు. విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను ఎంతో సమర్థంగా నిర్వహిస్తూ క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాలు, సమయపాలన వంటి లక్షణాలను ప్రతిబింబించారు. ఒక రోజు పాటు అధికారులుగా వ్యవహరించడం ద్వారా వారికి పాఠశాల నిర్వహణపై అవగాహన పెరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమం అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు



అశోక్ రావు,ఉపాధ్యాయులు శ్రీధర్, విఠల్, ఉపాధ్యాయురాలు కవితతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా సాగి, విద్యార్థులు సంతోషంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# తీగలసాగర్ చెరువులో లక్షలాది రూపాయల చేపల మృతి

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21 :**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని తీగల సాగర్ చెరువులో విషాదం నెలకొంది. చెరువులోని చేపలు ఆకస్మికంగా మరణించడంతో మత్స్యకారులకు భారీ నష్టం వాటిల్లింది. సుమారు రూ.5 లక్షల వరకు ఆర్థిక నష్టం జరిగి ఉంటుందని చెరువు నిర్వాహకులు పెద్దబోయిన ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.



చెరువు పరిసరాల్లో ఉన్న భ్రమరాంబిక కాలనీ, వి ఎస్ ఆర్ హోమ్స్,ఎల్లంకి కాలేజీ మరియు నుండి వస్తున్న మురికినీరు (డ్రైనేజీ) నేరుగా చెరువులోకి చేరడమే ఈ మరణాలకు ప్రధాన కారణమని బాధితుడు ఆరోపిస్తున్నారు. పెద్దబోయిన ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం: గతంలో బిజెపి నాయకులు ఎడ్ల రమేష్ ఈ చెరువును ఆనుకుని ప్రభుత్వ భూమిలో ఒక వెంచర్‌ను ఏర్పాటు చేశారు. ఆ వెంచర్ మరియు చుట్టుపక్కల కాలనీలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో, ఆ మురికినీటిని చెరువులోకి మళ్లించారు. ఈ కలుషిత నీటి ప్రభావంతోనే చెరువులోని చేపలు ఊపిరాడక మృత్యువాత పడ్డాయి. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి సాదుకున్న చేపలు కళ్లముందే ప్రాణాలు కోల్పోవడంతో ప్రసాద్ కన్నీరు మున్నీరయ్యారు. సంబంధిత కాలనీ నిర్వాహకులు మరియు బాధ్యులు తనకు జరిగిన రూ. 5 లక్షల నష్టాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి, చెరువులోకి డ్రైనేజీ నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



## బ్రిడ్జ్ వద్ద మహిళల భద్రత కోసం హైమాస్ట్ ఎల్ఈడి
# లైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి

### వినతిపత్రం అందచేసిన కాలనీ అధ్యక్షులు ఎ.విజయేందర్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, హైదరాబాద్ :**
రామంతాపూర్ బాగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జ్ (బాక్స్ కల్వర్ట్) వద్ద రాత్రి వేళల్లో పూర్తి చీకటి నెలకొనడం వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులకు తీవ్ర భద్రతా సమస్యలు ఏర్పడుతున్నాయని వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంపీ జాంగిర్ తో కలిసి కాలనీ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి సమస్యను వివరించారు. రాత్రి సమయాల్లో ఆ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు చేరుకొని మద్యం సేవించడం, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతోందని, దీని వల్ల కాలనీ ప్రజల్లో భయాందోళనలు పెరిగాయని చెప్పారు.మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని, వెంటనే ఆ బ్రిడ్జ్ వద్ద హైమాస్ట్ ఎల్ఈడి లైట్లు మరియు పోల్స్‌ను మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నీ కమిటీ సభ్యులతో కలిసి కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి కోరారు. ఈ చర్యలు తీసుకుంటే రాత్రి వేళల్లో వెలుతురు మెరుగుపడి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట పడటంతో పాటు ప్రజల భద్రత కూడా పెరుగుతుందని అధ్యక్షులు విజయేందర్ రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ త్వరలో ఈ సమస్యను పరిష్కరించి వెంటనే ఐమాక్స్ లైట్ పోల్ను లైట్ పోల్స్ ను మంజూరు చేయిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వెంకట్రెడ్డి నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎండీ జాంగిర్ వెంకట సాయి నగర్ కాలనీ టీం సభ్యులు



ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ,శివ, నరసింహ, చలపతిరావు, అశోక్, నరసింహ, విద్యాసాగర్, రమేష్ శెట్టి తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా,యాదగిరిగుట్ట పట్టణంలో, ఆలేరు పట్టణంలో నిర్వహించిన రంజాన్ పర్వదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రార్థనలు నిర్వహించి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, అన్ని మతాల ప్రజలు కలిసి శాంతి, సామరస్యంతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మతపెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ గా బిజ్జాల సోమ రాజయ్య గుప్త

### నియామక పత్రం అందజేసిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువంగిరి జిల్లా, ఆత్మకూర్ (ఎం) మండల బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీగా బిజ్జాల సోమ రాజయ్య గుప్త ని నియమిస్తూ నియామక పత్రం అందజేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మరియు మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, నాయకులు కోరే బిక్షపతి, లగ్గాని రమేష్, దుంపల కృష్ణ రెడ్డి, మస్కాపురం సంతోష్, దుంపల సురేందర్ రెడ్డి, చెవ్వ ఉప్పలయ్య, బాయని నవీన్, కంసాని రాంరెడ్డి, చింతల సోమరాజు, దయ్యాల చిన్న బీరప్ప, కనకణపు మహేష్ తధితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ...ఆర్థిక సహాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో బోట్ల యాకుబ్ ప్రమాదంలో మరణించిన సందర్భంగా వారి కుటుంబాని పరామర్శించి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి బీర్ల అనిత, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రగడ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. అలాగే టంగుటూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుకంటి బాబు 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎప్పటికి అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగుటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు కళ్లెపు నరేష్ మరియు వార్డు సభ్యులు కల్లెపూ సుభాష్ సీనియర్ కార్యకర్తలు మద్దూరి ఐలయ్య, బండి ఉమేష్, ఎలగందుల వెంకటయ్య, బండి కుమార్, జన్నే శ్రీనివాస్, కల్లెపు సుధీర్, ఎలగందుల వెంకటేష్, మామిడిల భారత్, జోగు ప్రసాద్ భూపెల్లి భాస్కర్, శగా వెంకటేష్, కల్లెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మూడు సంవత్సరాలుగా ఎస్‌డీఎఫ్‌సీ బిల్లులు పెండింగ్

**రూ.16 లక్షల పనులకు చెల్లింపులు లేవు**

**అప్పుల్లో కూరుకుపోయిన కాంట్రాక్టర్**

**తక్షణమే బిల్లులు విడుదల చేయాలని డిమాండ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలం గురుజువాడ గ్రామంలో ఎస్‌డీఎఫ్‌సీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ పెద్ద గొల్ల శ్రీధర్ సుమారు రూ. 16 లక్షల వ్యయంతో రోడ్డు పనులు పూర్తి చేసినప్పటికీ, ఇప్పటివరకు బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులను పూర్తి చేయడానికి అప్పులు చేసిన కారణంగా ప్రస్తుతం నష్టాల్లో ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి బాధితులకు న్యాయం చేయాలని గురుజువాడ గ్రామ మాజీ సర్పంచ్ సంగారెడ్డి డిమాండ్ చేశారు.

# బాణాపూర్ గ్రామంలో బీరప్పల గుడికి భూమి పూజ కార్యక్రమం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం బాణాపూర్ గ్రామశీ కురుమల ఆరాధ్య దైవం అయినటువంటి బీరప్ప ఆలయం కొరకు దేవగిరి మహరాజ్ చేతుల మీదుగా శనివారం నాడు భూమి పూజ చేయడం జరిగింది. బీరప్పల గుడి నిర్మించుకోవడానికి దేశ భూషణం సౌకారి తన సొంత భూమిని ఇవ్వడం జరిగింది. అలాగే దుర్గమ్మ గుడి కొరకు కూడా భూమి పూజ చేయడం జరిగింది. భూమి పూజ అనంతరం బీరప్ప గుడి కొరకు భూమిని ఇచ్చిన దాతకు దేవగిరి మహారాజ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. భూమి పూజలో గ్రామ సర్పంచ్ పుప్పాల అనిల్, ఉప సర్పంచ్ మేకల శంకర్ మరియు వార్డ్ మెంబర్ లు గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21 :** ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పర్వదినం వేడుకల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్చెరు పట్టణంలోని వివిధ ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డి లు పాల్గొని, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

# పట్లోళ్ల నరేందర్ రెడ్డి ముస్లిం సోదరులకు, సోదరిమణులకు, హృదయపూర్వక రంజాన్ పండగ శుభాకాంక్షలు

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21 :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలోని రమణీయ ఎన్‌క్లేవ్ ఫేజ్2 లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఎం.డి. మొయిన్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి వెళ్లి పట్లోల్ల నరేందర్ రెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపవాస దీక్షలు, ప్రార్థనలు సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, పరస్పర గౌరవం, సహన భావనలను పెంపొందించే పవిత్రమైన సందర్భంగా పేర్కొంటూ, ప్రతి ఇంట్లో ఆనందం, ఐశ్వర్యం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు చేపట్టే ఉపవాసాలు మనుషులలో క్రమశిక్షణ, సేవాభావం పెంచుతాయని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం ద్వారా సోదరభావం మరింత బలపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా స్థానికులతో పరస్పర అభివాదాలు చేసుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన పట్లోల్ల నరేందర్ రెడ్డి స్థానికులు అభినందించారు.



# ముస్లిం సోదరులు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు : గడీల శ్రీకాంత్ గౌడ్

**పటాన్‌చెరు మండలం ముత్తంగి డివిజన్‌లో కార్యక్రమం**

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21 :** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్‌చెరు మండల ఇంచార్జ్, మాజీ జెడ్పీటీసీ మెంబర్ గడీల శ్రీకాంత్ గౌడ్ , న్యూ టౌన్ కాలనీ, డి.ఎన్. కాలనీలోని మైనారిటీ కుటుంబాలను వారి నివాసాల్లో కలిసారు. బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి తో కలిసి రంజాన్ మహత్వాన్ని ప్రస్తావించి, సోదర సోదరీమణులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. ఐక్యత, సోదరభావం పెంపొందించే చర్యపటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలో రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన తర్వాత, మైనారిటీ సోదరులతో భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా హిందూ-ముస్లిం సోదరభావం, ఐక్యతను పెంపొందించేందుకు గడీల శ్రీకాంత్ గౌడ్ చేపట్టిన చర్యలు స్థానికుల అభినందం కలిగించాయి. “రంజాన్ పండుగ మనల్ని ఉపవాసం, దయ, శ్రద్ధల ద్వారా ఆధ్యాత్మికంగా ఏకం చేస్తుంది. అందరూ ఈ పండుగ సంతోషంగా జరుపుకోవాలి“ అని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.స్థానిక నాయకుల సహకారంబీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, మైనారిటీ కుటుంబాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. స్థానికులు ఈ చర్యను స్వాగతించి, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు జరగాలని కోరారు.



# మరోసారి భక్తి భావం చాటిన నీలం మధు ముదిరాజ్

**సొంత నిధులతో చిట్కుల్ లో రామ మందిర నిర్మాణం**

**శాస్త్రోక్తంగా మొదలైన శ్రీ రామచంద్రస్వామి ప్రతిష్టా వేడుకలు.వేద మంత్రాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21 :** ధర్మ రక్షణే ధ్యేయంగా, భక్తి భావంతో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శ్రీ రాముని ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. తన సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో శ్రీ రామచంద్రస్వామి దేవాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా దేవాలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. లోక కళ్యాణార్థం ఆయన చేపట్టిన ఈ శ్రీరామచంద్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా సాగింది. మొదటి రోజైన శనివారం నీలం మధు దంపతుల ఆధ్వర్యంలో ఉదయం 8:00 గంటలకు గోపూజ, మందిర ముఖ మండపంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము నిర్వహించి, భక్తుల సమక్షంలో దీక్షాధారణ, రక్షాబంధన, యాగశాల సంస్కారము వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అఖండ దీపస్థాపన, వాస్తు మండపారాధనలతో ఆలయ ప్రాంగణం ముచ్చట గొలిపింది.సాయంత్రం వేళ ప్రతిష్టా మూర్తులకు పంచవింశతి (25) కలశ స్నపనం (బింబ శు



ద్ధి) నిర్వహించారు. అనంతరం మూర్తులకు దీక్షాధారణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట యాగ మండప దేవతా హవనములు జరిపారు. వాస్తు, నవగ్రహ, క్షేత్రపాల దేవతలకు హోమాలు నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ వేడుకల్లో చిట్కుల్ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పవర్ లూమ్స్ కార్మికుల సమస్యల గురించి ప్రభుత్వ విప్ కు వినతిపత్రం అందజేసిన రఘునాథపురం పద్మశాలి నాయకులు

**హైద్రాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, రాజపేట:** రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి నాయకులు శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి చేనేత పవర్లూమ్స్ కార్మికుల సమస్యల గురించి వినతి పత్రం అందజచేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్,పవర్ లూమ్స్ త్రిఫ్ట పథకం సమస్య గురించి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల రుణమాఫీ, ఉచిత కరెంటు గురించి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించడం జరిగింది. పవర్లూమ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట పథకం మే 2025 ముగిసింది. త్రిఫ్ట్ పథకం ముగిసి 10 నెలలు అవుతున్న ఇంకా ప్రారంభం కాలేదని త్రిఫ్ట్ పథకం ప్రారంభం చేసే విధంగా చేనేత జౌళిశాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే తిరిగి త్రిఫ్ట్ పథకం ప్రారంభించాలని. త్రిఫ్ట్ పథకం చేనేత కార్మికులకు 8% డిపాజిట్ చేస్తే వారి ఖాతాకు ప్రభుత్వం16% జమ చేయుచున్నది 1200 జమ చేస్తే 2400 ఇస్తుంది) అదే మాదిరిగా పవర్లూమ్ వారికి జమ చేయాలని కోరనైనది, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఏప్రిల్ ఒకటి నుంచి ఈ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయించింది, హైశీడ్లూమ్స్ ( మగ్గం)కు 200 యూనిట్లు మర మగ్గాలకు 500 యూనిట్ల ఫ్రీ కరెంటు ఇవ్వనుందని, తమిళనాడులో మర మగ్గాలకు 750 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్నారని అదేవిధంగా మన తెలంగాణలో కూడా ప్రభుత్వం అమలు చేయాలని చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి పై సమస్యలు చేనేత మంత్రి తో కమిషనర్ తో చర్చించి అతి త్వరగా అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని ఈ సమస్యపై అసెంబ్లీలో గళం విప్పుతామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని చేనేత శాలువాతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ నేత, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బింగి రమేష్ నేత, గ్రామ ఉప సర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, పద్మశాలి నాయకులు సామల భాస్కర్ నేత, కటకం గణేష్ నేత, బల్ల మహేష్ నేత, ఎలగందుల శ్రీనివాస్ నేత, ఆడేపు భాస్కర్ నేత, నారాయణ లాలు నేత, బల్ల హరీష్ నేత, గోలి కిరణ్ నేత, చేన్న బాల సిద్ధులు నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ ఈటల ఫ్లెక్సీ చించినవారిని కఠినంగా శిక్షించాలి : బీజేపీ నాయకులు


**ప్రజాస్వామ్యానికి అవమానం, ఎంపీ ఫ్లెక్సీల తొలగింపుపై మండిపడ్డ బీజేపీ నాయకులు**

**ఎంపీ ఫ్లెక్సీల తొలగింపుపై ఆగ్రహం అధికారుల దౌర్జన్యంపై బీజేపీ వార్నింగ్**

**ఫ్లెక్సీ తొలగింపుపై రాజకీయ దుమారం అధికారులపై కఠిన చర్యల డిమాండ్**

**ఎంపీ అవమానంపై బీజేపీ ఆగ్రహం ఉద్యమానికి పిలుపు**

**కుత్బుల్లాపూర్, మార్చ్ 21, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** ఎంపీ ఈటలను అవమానించిన అధికారులకు కఠిన హెచ్చరిక చేసారు బీజేపీ నాయకులు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుచిత్ర సెంటర్ సహా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు కేవలం రెండు గంటల్లోనే తొలగించడం పై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మెద్చల్-మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీ గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ....ఇది పూర్తిగా పక్షపాత వైఖరి. ఇతర పార్టీల ఫ్లెక్సీలను అలాగే ఉంచి, ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీ ఫ్లెక్సీలను మాత్రమే లక్ష్యంగా తీసుకుని తొలగించడం చాలా దురదృష్టకరం. ఇది ఎంపీపై జరిగిన అవమానం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యాన్ని అవమానించడం కూడా. ఈ చర్యల వెనుక ఉన్న అధికారులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే బీజేపీ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాము అని ఘాటుగా హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టి, ఎవరి ఆదేశాలతో ఈ చర్యలు జరిగాయో వెల్లడించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో డిప్యూటీ



కమిషనర్ను కలిసి వినతి పత్రం సమర్పించి వారిలో కట్టా కుమార్, గరిగె శేఖర్, పులి బాలరాం, కంది శ్రీరాములు, భీమ్ రాజ్, నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# పత్తి చేనులో ఒకరోజు పసికందు. గుండెల్ని పిండేస్తున్న ఘటన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం సీతానగర్ సమీపంలో పత్తి చేనులో ఒక రోజు వయస్సు గల శిశు బాలికను వదిలివేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. గుడ్డలో కట్టి పొదల్లో పడేసిన శిశువును స్థానికులు గుర్తించి వెంటనే ఇస్గాం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, స్థానిక సర్పంచ్, గ్రామస్తులు కలిసి శిశువును సురక్షితంగా రక్షించి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు సమాచారం. అనంతరం సంరక్షణ కోసం చైల్డ్ వెల్ఫేర్ శాఖకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు శిశువును వదిలిన వ్యక్తులను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఫుటేజ్, స్థానిక సమాచారం సేకరిస్తున్నారు. నవజాత శిశువును ఈ విధంగా వదిలివేయడం అమానవీయమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, పిల్లలు లేని కుటుంబాలు దత్తత కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఇలాంటి కన్న పేగు బంధాన్ని ఒక్కరోజు లోనే వద్దనుకున్న తల్లిదండ్రులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ, ఆర్థిక, సామాజిక ఒత్తిడులు, అవగాహన లోపం వంటి కారణాల వల్ల





ఇలాంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. అవాంఛిత గర్భధారణలపై అవగాహన, అత్యవసర సహాయ సేవలు, సురక్షిత శిశు సంరక్షణ కేంద్రాలపై ప్రచారం పెంచాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శిశువులను ప్రమాదంలో పడేయకుండా, సమీప ఆసుపత్రులు లేదా అధికారులకు అప్పగించాలని అధికారులు సూచిస్తున్నారు. సమాజం అప్రమత్తంగా ఉండి ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు సహకరించాలని కోరుతున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుని వివాహ దినోత్సవ వేడుకలు

**నమిల మహేందర్ గౌడ్ దంపతులను సత్కరించి అభినందించిన పలువురు ప్రముఖులు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దంపతులను పలువురు ప్రముఖులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఉద్యోగులు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా వివాహ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఆయన స్వగృహంలో కేక్ కట్ చేయించి శాలువాలతో పూలదండలు ప్రత్యేక బహుమతులతో సత్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు తయ్యాబలి మిగిలిన ముస్లిం సోదరులు, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, డాక్టర్ చింతల రవి దంపతులు, పుంటికూర మహేష్, రేగు సిద్ధులు, గోలనకొండ బిక్షపతి, ఆంజనేయులు,



పొట్టబత్తిని వెంకటేశం, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ఎక్కలదేవి వెంకటేశం, పెంట సత్యం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న జర్నలిస్టులకు చేనేత శాలువాలతో నమిల మహేందర్ గౌడ్ దంపతులు సత్కరించారు.

# అపర భగీరధుడు కేసీఆర్: పల్లె సంతోష్ గౌడ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, రాజాపేట:**
కాలేశ్వరం నుండి గోదావరి నీళ్లను మల్లన్న సాగర్ ద్వారా రాజాపేట మండలం రఘునాథపురం చెక్ డ్యామ్ నిండి పారుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ల చిత్రపటానికి శనివారం రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, గ్రామ రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతంగా ఉన్న గ్రామం ప్రస్తుతం గోదావరి జలాలతో పారుతుంది అంటే దానికి ఒకే ఒక్క కారకుడు అపర భగీరథుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావని ఆయన దృఢ సంకల్పంతోనే గోదారి జలాలు సహకారం జరిగిందని కాలేశ్వరం ప్రాజెక్ట్ కట్టకముందు ప్రాంతమంతా కూడా ఎడారిగా మారి కనీసం పాడి పశువులకు మంచినీరు దొరకలేదని ఒక్క ఎకరా కూడా పారే పరిస్థితి లేదని అన్నారు. అంతేకాకుండా బిక్కేరు వాగుపై మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో అనేక చెక్ డ్యాములు నిర్మించడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయని ఈ ప్రాంత రైతులు కేసీఆర్ కి జీవితాంతం రుణపడి ఉంటారని కాలేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు కాలేశ్వరం



ప్రాజెక్టు రాష్ట్రానికి వరప్రధాయినిగా మారిందని తెలుసుకోవాలని ఎద్దేవ చేశారు. ఇది కేవలం బిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమైందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక తట్టేడు మట్టి కూడా కాలేశ్వరంలో తీయలేదని ఆ ప్రాంత రైతులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, వార్డు మెంబర్లు ఎర్ర మల్లేష్ తుంగ అక్షయ్ కుమార్ తుంగ సతీష్ నాయకులు కలకుంట్ల పోచయ్య, కటకం చిన్న వెంకటేశం, కుందనపల్లి నరసింహులు,బత్తిని పరుశరాములు ,బత్తేమ్ సిద్ధిరాములు, తుంగ నగేష్, బొద్దుల శ్రీకాంత్, పిట్టల వెంకటేశం బత్తెం నాగరాజు కటకం పృథ్వీరాజ్ ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు

# పటాన్ చెరు బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్

**భారతి నగర్, రామచంద్రపురం ఈద్గాల్లో ప్రార్థనలు**





**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21 :**
పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. భారతి నగర్, రామచంద్రపురం డివిజన్లలో ఈద్గాల వద్ద ప్రార్ధనలు ముగించుకుని వస్తున్న ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జగన్నాథ్ రెడ్డి, నాయకులు పరమేష్ యాదవ్, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు అజీముద్దీన్, మైనార్టీ నాయకులు గౌస్, రఫిక్, కుతుబుద్దీన్, అన్వర్, జావిద్, షకీల్, జాకీర్, జైపాల్, శ్రీకాంత్ రెడ్డి మరియు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# చల్లగా చూడు తల్లి..!

## పూజ శ్రీ ఆనందగిరి మాత


## వైభవంగా వసంత నవరాత్రులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, జహీరాబాద్ :**
చైత్ర మాసపు పవిత్ర వసంత వేళలో అమ్మవారి కృపతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చెందిన పూజ శ్రీ ఆనందగిరి మాత ఆకాంక్షించారు. మనూరు మండలం బిల్లాపూర్లోని శ్రీ దత్తగిరి పూర్వాశ్రమంలో ఉగాది పర్వదినాన ప్రారంభమైన వసంత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల తో ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణం మంత్రోచ్చారణలతో, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. వసంత నవరాత్రులలో భాగంగా మూడవ రోజు శనివారం అమ్మవారు లలితా త్రిపురసుందరి రూపంలో చంద్రఘంట దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమై, అమ్మవారికి నిత్యార్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. స్వామివారి పాదుకలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందగిరి మాతాజీ మాట్లాడుతూ... వసంత నవరాత్రులు ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే పవిత్ర కాలమని, ఈ రోజుల్లో భక్తి, నిష్ఠతో అమ్మవారిని ఆరాధిస్తే ఇష్టకామ్యాలు నెరవేరుతాయని తెలిపారు. వసంత నవరాత్రి మహోత్సవాలు శ్రీరామనవమి వరకు కొనసాగనున్న నేపథ్యంలో, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆమె పిలుపునిచ్చారు.

# నేడు డీసీసీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం....

## ముఖ్య అతిథులు టిపిసిసి చీఫ్ గామహేష్ కుమార్ గౌడ్,ఎంపీ చమల కిరణ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** భువనగిరి పట్టణంలోని పాత వివేరా హోటల్ లో నేడు డీసీసీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథులుగా రానున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య, పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యుల యొక్క నియామకం అయిన తర్వాత ప్రమాణ స్వీకార పదవి బాధ్యతల కార్యక్రమాన్ని పాత హోటల్ వివేరాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా బీర్ల ఐలయ్య కోరారు.

# బసంతపురంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టిన సర్పంచ్- మెండు రత్నమాల సత్తిరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్,మార్చి 21, రాజపేట:** రాజపేట మండలం బసంతపురం గ్రామంలో నీటి ఎద్దడి ఉండటం వలన వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి రెండు బోర్ బావులకు కొత్త మోటర్లు తెప్పించి, వాటిని ఫిట్ చేయించారు. గ్రామంలో నీటి కొరత లేకుండా సర్పంచ్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుల్లపల్లి రాజు గౌడ్, వార్డు సభ్యులు, మెన్డు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ రాములమ్మ, గంధ మల్ల కవిత, ములకలపల్లి రమేష్, వడ్లకొండ మాధవి, మరియు మెండు భాస్కర్ రెడ్డి, మెన్డు మధుసూదన్ రెడ్డి, మెండు ప్రశాంత రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, వడ్లకొండ సురేష్, నలబోలు రాజిరెడ్డి, గొల్లపల్లి వినయ్, వడ్లకొండ మహేష్, ములకలపల్లి సాయిరాం, గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో శ్రీ మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటి ఏర్పాటు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, రాజాపేట:** రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో పద్మశాలి సంఘం ఆవరణంలో సమావేశమై శ్రీ మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ పద్మశాలి కుల బంధువుల సమక్షంలో ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో గౌరవ సలహాదారులు కటకం నారాయణ,రాచకొండ స్వామి, బోగ లక్ష్మీనారాయణ, గాడిపెల్లి శ్రవణ్ కుమార్,గుర్రం సిద్దిరాములు,బొద్దుల వెంకటేశం, బోగ వెంకటయ్య, బింగి అశోక్, గౌరవ అధ్యక్షులు బింగి బాలరాజు, శ్రీ మార్కండేయ స్వామి నిర్మాణ కమిటీ అధ్యక్షులుగా కటకం వెంకటేశం, ఉపాధ్యక్షులు నల్ల అశోక్, ఉపాధ్యక్షులు బల్ల నరహరి, ప్రధాన కార్యదర్శి బల్ల యాదేష్ ,కోశాధికారి బింగి రమేష్, కార్యదర్శి వల్లకాటి బాబురావు, కార్యవర్గ సభ్యులు,సీత రామ కృష్ణ,బల్ల హరీష్,పొట్టబత్తిని మల్లికార్జున్,రేగొండ వెంకటేశం, ఆడెపు భాస్కర్, గుజ్జ రామచంద్రం,బల్ల మురళి గంజి పాండు, యెంగల్దదాస్ వెంకటేశం, భోగ రాజు,కటకం గణేష్ ,ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు కుల బాంధవులు అందరూ పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

**జహీరాబాద్,మార్చి 21 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలో శనివారం ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిడాక్టర్ చంద్రశేఖర్ పాల్గొని ముస్లిం మైనారిటీ సోదరులకు పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ మనందరిలో సోదరభావాన్ని పెంపొందించాలని,కొత్త ఉత్సాహాన్ని నింపాలని కోరుకుంటున్నామన్నారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం, మాజీ టీజీఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ ను కలిసి వారు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే వివిధ ముస్లిం సోదరుల గృహాలకు వెళ్లి రంజాన్ పండుగ శు



భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ యునూస్, వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ముల్తాని, సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్‌రెడ్డి,కౌన్సిలర్లు ఖజామియా, అరుణ్‌కుమార్,జావిద్,జాఫర్,జహంగీర్,మహేష్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అశ్విన్ పాటిల్, మల్లికార్జున్,ప్రమోద్‌కుమార్,సందీప్‌కుమార్,పాండు యాదవ్,పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న

# కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్....!



**జహీరాబాద్ మార్చ్ 21 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా కోహిర్ పట్టణంలో శనివారం రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మసీదుల్లో, పట్టణ శివారుల్లోని ఈద్గాల వద్ద ముస్లిం మైనార్టీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకల్లో కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ కౌన్సిలర్ లు తదితరులు హాజరై పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ముస్లిం మైనార్టీలు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు మత పెద్దలు, మత గురువులు తదితరులు పాల్గొన్నారు. కాగా రంజాన్ పండుగను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోహిర్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మాట్లాడుతూ ముస్లిం సోదరి సోదరులు అందరు ఎల్లకాలం సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి అలై బలై తీసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## జాగ్రత్త.. సమోసాలను ఇష్టంగా తింటున్నారా?

# హైదరాబాద్ లో కల్తీ సమోసాల గుట్టురట్టు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, హైదరాబాద్:** మీరు బయట దొరికే వేడి వేడి సమోసాలను ఇష్టంగా తింటున్నారా? అయితే ఈ వార్త చదివిన తర్వాత మీరు రెండోసారి ఆలోచించక తప్పదు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ, అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో సమోసాలు తయారు చేస్తున్న ఒక భారీ అక్రమ కేంద్రాన్ని హైదరాబాద్ పోలీసులు రట్టు చేశారు. శనివారం హైదరాబాద్ సిటీ పోలీస్ ఎక్స్ వేదికగా తెలిపిన ప్రకారం.. జియాగూడ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా సమోసాలు తయారు చేస్తున్నట్లు అందిన పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్, కుల్సుంపురా పోలీసులు, హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ సంయుక్తంగా దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో వెలుగుచూసిన నిజాలు అధికారులనే విస్తుపోయేలా చేశాయి.

**షాకింగ్ నిజాలు ఇవే..**

సమోసాల తయారీలో కుళ్ళిపోయిన ఉడికించిన గుడ్లను, పదే పదే వాడిన కలుషిత నూనెను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్న అబ్దుల్ రషీద్ (73) వద్ద ఎటువంటి లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, కనీసం ఫైర్ సేఫ్టీ క్లియరెన్స్ గానీ లేవు. ఈ తయారీ కేంద్రం అత్యంత మురికిగా, కనీస ఆరోగ్య సూత్రాలు పాటించకుండా నడుస్తోంది.

**రూ. 5 లక్షల విలువైన సామాగ్రి సీజ్:**

ఈ సోదాల్లో సుమారు రూ. 5 లక్షల విలువైన కలుషిత ఆహార పదార్థాలను పోలీసులు సీజ్ చేశారు. ఇందులో భారీగా నిల్వ ఉంచిన సమోసాలు, మైదా పిండి, స్వీట్




కార్న్, యంత్రాలు ఉన్నాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## తినడానికి తిండికి దిక్కు లేదు కానీ...

# భారత్ పై మిలిటరీ దాడులు చేస్తాం అని పాకిస్థాన్ వార్నింగ్.!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21 :** పాకిస్థాన్.. భారత్ పై మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్న తరుణంలో భారత్- పాకిస్థాన్ మధ్య మరోసారి తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మేరకు పాకిస్థాన్ మాజీ హైకమిషనర్ అబ్దుల్ బాసిత్.. భారత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ లోని పలు కీలక నగరాలపై మిలిటరీ దాడులు చేయాలని ఆదేశించారు. పశ్చిమాసియా నుంచి పాకిస్థాన్ పై దాడులకు పాల్పడితే ప్రతీకార చర్యగా తాము భారత్ పై దాడులు చేస్తామని హెచ్చరించారు. తాజాగా జరిగిన లైవ్ బ్రాడ్ కాస్ట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. అబ్దుల్ బాసిత్ 2014 నుంచి 2017 వరకు పాకిస్థాన్ హైకమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.ప్రస్తుతం పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే యుద్ధంలో భాగంగా ఒకవేళ అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా పాకిస్థాన్ పై దాడులకు పాల్పడితే పాకిస్థాన్ చూస్తూ ఊరుకోదని.. వెంటనే భారత్ పై ప్రతీకార దాడులు చేస్తుందని అబ్దుల్ బాసిత్ స్పష్టం చేశారు. అమెరికా తమ రేంజ్ లో లేదు కాబట్టి డిఫాల్ట్ గా భారత్ లోని దిల్లీ, ముంబై లాంటి పెద్ద పెద్ద నగరాలపై అణుబాంబులు వేస్తామని ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. మరోవైపు పాకిస్థాన్ నుంచి తమకు న్యూ క్లియర్ థ్రెట్ ఉందని అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ఇటీవల తెలిపిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇక జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గామ్ లోయలో గతేడాది ఏప్రిల్ 22 న ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే ఈ దాడికి పాల్పడింది పాకిస్థాన్ అని



తేలిన నేపథ్యంలో మే 7-10 మధ్య పాకిస్థాన్ లోని 9 కీలక స్థావరాలపై భారత్ దాడులకు పాల్పడింది. వాటిని ధ్వంసం చేసింది. వందలాది మంది టెర్రరిస్టులను హతమార్చింది.భారత్ ధ్వంసం చేసిన పాకిస్థాన్ స్థావరాల్లో ముజఫరాబాద్ లోని సవాయ్ నాలా క్యాంప్, ముజఫరాబాద్ లోని సిడ్నా బిలాల్ క్యాంప్, కోట్లీలోని గుల్ పూర్ క్యాంప్, భీంబర్ లోని బర్నాలా క్యాంప్, కోట్లీలోని అబ్బాస్ క్యాంప్, సియాల్ కోట్ లోని సర్జాల్ క్యాంప్, సియాల్ కోట్ లోని మెహమూనా జోయా క్యాంప్, మురిడ్ కే లోని మార్కాజ్ టైబా క్యాంప్, బహావల్ పుర్ లోని మార్కజ్ సుభానల్లా క్యాంప్ ఉన్నాయి.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, రాజపేట:**
రాజాపేట మండలంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. 41 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులు శనివారం ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదలకు వస్త్ర ధన సాయం చేశారు. ఈద్గా వద్దకు చేరుకున్న పలువురు నాయకులు స్వచ్ఛంద సంస్థల వారు ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ రాజపేట సర్పంచ్ కోయ మధు, తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కోతకు గురైన రోడ్డు..రాకపోకలకు తీవ్ర అంతరాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, రాజాపేట:**
రాజపేట యాదగిరిగుట్ట ప్రధాన రోడ్డు మీద ఉన్న పొట్టిమర్రి వాగు లో నీరు వస్తుండడంతో రోడ్డు కోతకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. పొట్టిమర్రి వాగు తాత్కాలిక రోడ్డు కోతకు గురై పైపుల మీద పోసిన మట్టి కొట్టుకుపోయి శనివారం తెగినది. రోడ్డు మూసి వేసినట్లు పోలీసులు సూచించారు.ఈ మార్గం పనులు పునరుద్ధరణ చేసే వరకు వాహనదారులు ఈ మార్గంలో రావద్దని గమనించాలని ఎస్సై లింగారెడ్డి  కోరారు.మల్లన్న సాగర్ నుంచి తుంగతుర్తి నియోజకవర్గానికి సాగునీరు అందించడానికి నీటిని ఇటీవల విడుదల చేశారు. అయితే పొట్టిమర్రి వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఇటీవలనే మొదలుపెట్టడం ప్రస్తుతం నీరు రావడంతో వేసిన పైపుల మీద నుంచి నీరు ప్రవహించడంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. వాహనదారులు రఘునాధపురం మీదుగా, లేదా బేగంపేట మీదుగా రాజపేటకు చేరుకోవాలని పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి దారి మళ్లిస్తున్నారు. ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు

## సిపిఐ సీనియర్ నేతకు నివాళులర్పించిన నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 21, రాజాపేట:**
రాజపేట మండలం బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పాపమ్మల నరసయ్య  మృతి చెందగా శనివారం సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాపం నరసయ్య పార్టీవ దేహానికి ఎర్రబట్ట కప్పి జోహార్లతో నివాళులర్పించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ నరసయ్య లేని లోటు సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు. పార్టీలో ఉండి ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ, ఏ టి సి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు పేట వెంకటయ్య, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, దేవి సత్తయ్య, సీనియర్ నాయకులు జిల్లా వెంకటయ్య, జిల్లా బాలరాజు, గుర్రం రాములు మానుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు ..

## వాహనాలపై మీడియా స్టిక్కర్లు.. సుప్రీంకోర్టు సీరియస్ కామెంట్స్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, ఢిల్లీ :**
నిందితుల ఫోటోలు, వీడియోలను పోలీసులు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం పట్ల సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యలు పారదర్శక దర్యాప్తునకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్న అభిప్రాయపడింది. కేసుకు సంబంధించి నిందితుల ఫోటోలు, వీడియోలను పోలీసులు సామాజిక మాధ్యమాల్లో అప్ లోడ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ హేమేంద్ర పటేల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్ బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పాంచోలిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. నిందితులను మోకాళ్లపై కూర్చోబెట్టడం, తాళ్లతో కట్టడం, ఊరేగించడం వంటి దృశ్యాలను పోలీసులు సోషల్ మీడియాలో పెడుతున్నారని, దీనివల్ల ప్రజల్లో నిందితులపై ముందే ఒక వ్యతిరేక భావన ఏర్పడుతోందని పిటిషనర్ తరపు న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ వాదించారు.

**ప్రతిఒక్కరూ మీడియాగా మారిపోతున్నారు:**
ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ మీడియాగా మారిపోతున్న ఈ కాలంలో ఇలాంటి చర్యలు నిందితులకు దక్కాల్సిన 'న్యాయమైన విచారణ' హక్కుకు విఘాతం కలిగిస్తాయని ధర్మాసనం పేర్కొంది. టీవీ ఛానెళ్ల కంటే సోషల్ మీడియాలో నియంత్రణ తక్కువగా ఉంది అని జస్టిస్ బాగ్చీ వ్యాఖ్యానించారు. దర్యాప్తు సంస్థలు బాధితులకు కానీ, నిందితులకు కానీ అనుకూలంగా ఉండకూడదని, నిజానిజాలను వెలికితీయడమే వారి పని అని కోర్టు గుర్తు చేసింది. మీడియా సమావేశాల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విచారణను ప్రభావితం చేయకూడదని పేర్కొంది.వాహనాలపై

**మీడియా స్టిక్కర్లు డిజిటల్ అరెస్టు లాంటిదే:**
పట్టణాల్లో చాలామంది తమ వాహనాలపై మీడియా అని



స్టిక్కర్లు వేసుకుని తిరుగుతున్నారని, విడివిడిగా ఉన్న సోషల్ మీడియానే ఇక్కడ సమస్య అని జస్టిస్ బాగ్చి అన్నారు. దాంతో ఇది ఒక రకమైన 'డిజిటల్ అరెస్ట్' లాంటిదని సీజేఐ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియాలో కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు కేవలం బ్లాక్ మెయిలింగ్ కోసమే నడుస్తున్నాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల మీడియా బ్రీఫింగ్‌లకు సంబంధించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించడానికి ఇప్పటికే రాష్ట్రాలకు మూడు నెలల గడువు ఇచ్చామని కోర్టు తెలిపింది. ఈ అంశంపై మరింత లోతైన అధ్యయనం అవసరమని భావించిన ధర్మాసనం, ఏప్రిల్ తర్వాత సమగ్రమైన వివరాలతో మళ్లీ పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీంతో పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు

## ఘజియాబాద్‌లో గూఢచర్యం కేసు: 15 మంది అరెస్ట్, పాకిస్తాన్‌తో సంబంధాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, ఉత్తరప్రదేశ్:**
ఘజియాబాద్‌లో ఒక పెద్ద గూఢచర్య కేసులో పోలీసులు మరో 9 మందిని అరెస్ట్ చేయడంతో, మొత్తం అరెస్ట్ అయిన వారి సంఖ్య 15కి చేరింది. వీరిలో ఐదుగురు మైనర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేసులో పాకిస్తాన్‌తో సంబంధాలున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఘజియాబాద్‌లో వెలుగుచూసిన గూఢచర్య కేసులో దర్యాప్తు ముమ్మరమైంది. తాజాగా 9 మందిని అదుపులోకి తీసుకోవడంతో, మొత్తం అరెస్ట్ అయిన వారి సంఖ్య 15కి చేరుకుంది. అరెస్టయిన వారిలో ఐదుగురు మైనర్లు ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ అరెస్టులతో కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ప్రాథమిక విచారణలో, ఈ గూఢచర్య కార్యకలాపాలు పాకిస్తాన్‌లోని వ్యక్తులతో సంబంధం కలిగి ఉన్నాయని వెల్లడైంది. అరెస్టయిన కొందరు వ్యక్తులు పాకిస్తాన్‌లోని తమ అనుబంధ వ్యక్తులతో సంప్రదింపులు జరిపినట్లు ఆధారాలు లభించాయి. వీరి కార్యకలాపాలపై పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు.ఢిల్లీలోని చారిత్రాత్మక రెడ్ ఫోర్ట్ వద్ద జరిగిన పేలుడు ఘటనకు సూత్రధారిగా భావిస్తున్న సోహైల్‌కు, ఈ కేసులో అరెస్ట్ అయిన వారికి సంబంధం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ



అనుబంధంపై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. అరెస్టయిన వారిని విచారించి, వారి నుంచి కీలక సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కేసులో మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

## ఎల్బీనగర్లో హుక్కా సెంటర్లపై పోలీసుల మెరుపు దాడులు.. 37మంది అదుపులోకి!?

**హైదరాబాద్ పల్స్ న్యూస్ మార్చ్ 21, హైదరాబాద్ :**
ఎల్బీనగర్ నియోజకవర్గంలో హుక్కా సెంటర్లపై ఎల్బీనగర్ డివిజన్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఎల్బీనగర్, నాగోల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు హుక్కా సెంటర్లను లక్ష్యంగా చేసుకుని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సేహరి కేఫ్ హుక్కా సెంటర్‌పై పోలీసులు దాడులు నిర్వహించి భారీగా హుక్కా సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఎల్బీనగర్‌లోని ఎల్వోసీ హుక్కా సెంటర్‌పైనా రెయిడ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ.. 'ఎల్బీనగర్, నాగోల్ పరిధిలోని ఎల్వోసీ, సేహరి కేఫ్ లలో లో హుక్కా సెంటర్లు నడుపుతున్నారని విశ్వసనీయ సమాచారంతో పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని తెలిపారు.ఇక్కడ హుక్కా సెంటర్ అనధికారికంగా, చట్ట విరుద్ధంగా నడిపిస్తున్నారు. హుక్కా పార్ట్స్, సంబంధిత మెటీరియల్, పైపులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నాగోల్లో సుమారు 20 మంది, ఎల్బీనగర్లో 17 మంది హుక్కా తాగుతూ పట్టుబడ్డారు. వీళ్లంతా బంజారాహిల్స్, మాసబ్ ట్యాంక్, బండ్లగూడ, ఎల్బీనగర్ చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి యువత వచ్చి ఇక్కడ హుక్కా సేవిస్తున్నారు. నాగోల్ సేహరి హుక్కా కేఫ్లో ఒక్కసారి హుక్కా తాగితే రూ. 700 వసూలు చేస్తున్నట్లు వారు చెప్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే హుక్కా సెంటర్లను బ్యాన్ చేసింది. అయినప్పటికీ నాగోల్లో కౌశిక్ అనే వ్యక్తి ఈ హుక్కా సెంటర్ నడుపుతున్నట్లు తెలిసింది. ఈ దాడుల్లో మొత్తం 37 మందిని అదుపులోకి తీసుకున్నాం. ఎల్వోసి హుక్కా సెంటర్‌లో 12 మంది యువకులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రక్త నమూనాలను సేకరించాం. సేకరించిన నమూనాల నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటాం' అని ఏసీపీ కృష్ణయ్య తెలిపారు




### తనకు ప్రాణహాని ఉందని.. కేంద్ర హోంమంత్రి

## జోక్యం కోరిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్!"

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 21, మెయిన్ డెస్క్ :**
తనకు ప్రాణ హాని ఉందని హైదరాబాద్‌లోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అత్యవసర లేఖ రాశారు. గత కొద్ది రోజులగా తనకు తన కుటుంబ సభ్యులకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి నిరంతరం ఫోన్ కాల్స్, లేఖల ద్వారా ప్రాణహాని బెదిరింపులు వస్తున్నాయని ఆయన తన ఫిర్యాదులో హోంమంత్రికి తెలిపారు. శ్రీరామనవమి శోభాయాత్ర సమయంలో తనను అంతమొందించేందుకు 'స్నైపర్లను' సైతం రంగంలోకి దించినట్లు తనకు సమాచారం ఉందని, ఈ విషయంపై స్థానిక పోలీసులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీస చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర పోలీసుల ఉదాసీనత వల్ల తన భద్రత ప్రమాదంలో పడిందని, అందుకే కేంద్రం జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.అలాగే తనకు వస్తున్న ఈ బెదిరింపుల వెనుక ఉన్న కుట్రను ఛేదించేందుకు కేంద్ర నిఘా సంస్థలతో ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపించాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించడమే కాకుండా, తన భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా సింగ్ అమిత్ షాను అభ్యర్థించారు. పాతబస్తీలో అత్యంత ప్రభావవంతమైన హిందూత్వ నాయకుడిగా ఉన్న రాజాసింగ్‌కు గతంలోనూ అనేకమార్లు అంతర్జాతీయ నెంబర్ల నుంచి బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు స్వయంగా కేంద్ర హోంమంత్రికి లేఖ రాయడం రాజకీయ వర్గాల్లో మరియు ఆయన అనుచరుల్లో తీవ్ర కలకలం రేపుతో







## దర్శకులను సూపర్‌స్టార్లు తొక్కేస్తున్నారు

వివాదాస్పద అంశాలపై కూడా సూటిగా, స్పష్టంగా తన అభిప్రాయాలను వెల్లడించే నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతీయ సినీ పరిశ్రమలో సూపర్‌స్టార్లు ఫిల్మ్‌మేకర్లను వేధిస్తారని, వారిని బెదిరింపులకు గురిచేస్తారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఈ విషయంపై ఆమె గళం విప్పారు. హాలీవుడ్‌లో ప్రముఖ నటుల కంటే దర్శకులకే ఎక్కువ పేరు, గౌరవం ఉంటాయని, కానీ బాలీవుడ్‌లో పరిస్థితి దానికి పూర్తి భిన్నంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల ఘన విజయం సాధించిన 'ధురంధర్ 2' చిత్రం సందర్భంగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ప్రశంసిస్తూ కంగనా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక సుదీర్ఘమైన నోట్ రాశారు. భారతీయ చిత్ర పరిశ్రమలో దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులు తీవ్రమైన శ్రమకు గురవుతారని, కానీ వారికి సరైన పారితోషికం గానీ, గుర్తింపు గానీ లభించడం లేదని ఆమె పేర్కొన్నారు. "ధురంధర్ విజయంలో గొప్ప విషయం ఏమిటంటే, ఆదిత్య ధర్ ఒక సూపర్‌స్టార్ డైరెక్టర్‌గా స్థిరపడటం. స్పీల్‌బర్గ్, టరంటినో, నోలన్ వంటి హాలీవుడ్ సూపర్‌స్టార్ దర్శకులకు ఎప్పుడూ అక్కడి నటుల కన్నా అధిక ప్రాధాన్యత ఉంటుంది. కానీ మనం మన ఫిల్మ్‌మేకర్లకు తగినంత గౌరవం ఇవ్వం" అని కంగనా వ్యాఖ్యానించారు."దర్శకులు అధిక శ్రమకు గురవుతూ, తక్కువ వేతనం పొందుతూ సూపర్‌స్టార్ల చేతిలో వేధింపులకు గురవుతున్నారు. దీని ఫలితంగానే, ఫిల్మ్‌మేకర్ కావాలని లేదా సినిమాటోగ్రాఫర్ అవ్వాలని కలలు కనే యువతను నేను ఎప్పుడూ కలవలేదు. ప్రతి ఒక్కరూ తమకు టాలెంట్ ఉందని చెప్పుకుంటారు, కానీ అందరూ నటులు కావాలనే కోరుకుంటారు. ఇక్కడ ఏ హీరో కన్నా ప్రకాశవంతంగా వెలిగిపోతున్న ఒక సూపర్‌స్టార్ ఫిల్మ్‌మేకర్ (ఆదిత్య ధర్) ఉన్నారు. ఇప్పుడు ఎందరో యువకులు ఆయన కథను చూసి, ఆయనలాగే ఎదగాలని ఆకాంక్షిస్తారు. సినీ పరిశ్రమను ఉన్నత శిఖరాలకు తీసుకెళతారు. ఆదిత్య ధర్... మీకు నా వందనాలు" అని కంగనా తన పోస్టులో రాసుకొచ్చారు.ఈ పోస్టులో దర్శకుడు ఆదిత్య ధర్‌పై ప్రశంసల వర్షం కురిపించిన కంగనా, చిత్ర కథానాయకుడు రణ్‌వీర్ సింగ్‌ను గానీ, ఇతర నటీనటులను గానీ ట్యాగ్ చేయకపోవడం గమనార్హం.



## 'రాకాస'తో వస్తున్న కొణిదెల నిహారిక..

### మళ్లీ మేకప్ వేసుకోవడానికి రెడీ అని వెల్లడి

మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నిహారిక కొణిదెల ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉన్నారు. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రాళ్ళు' భారీ విజయం సాధించడంతో, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'రాకాస'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు.సంగీత్ శోభన్ హీరోగా నటించిన ఈ చిత్రంపై నిహారిక ధీమాగా ఉన్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఇది ఒక 'హర్రర్ కామెడీ ప్లస్ ఫాంటసీ' జానర్‌లో తెరకెక్కిన సినిమా. కుటుంబ సభ్యులందరూ కలిసి చూసేలా క్లీన్ ఎంటర్‌టైనర్‌గా దీనిని రూపొందించామని నిహారిక తెలిపారు. ఇప్పటికే సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వంటి హిట్ వెబ్ సిరీస్ నిహారిక నిర్మించారు. ఇప్పుడు అదే కాంబోలో సినిమాతో వస్తుండటం విశేషం.ప్రస్తుతం నటనకు దూరంగా ఉన్న నిహారిక, మళ్ళీ మేకప్ వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తాజాగా ప్రమోషన్లలో ఆమె మాట్లాడుతూ తన సెకండ్ ఇన్నింగ్స్ గురించి క్లారిటీ ఇచ్చారు. గత కొంతకాలంగా అనేక కథలు వింటున్నానని, అందులో కొన్ని స్క్రిప్ట్లు తనకు బాగా నచ్చాయని చెప్పారు. అన్నీ కుదిరితే 2027లో మళ్ళీ హీరోయిన్‌గా వెండితెరపై కనిపించే అవకాశం ఉందని ఈ మెగా ముద్దుగుమ్మ వెల్లడించారు.

## ఇది సినిమా కాదు... రీసెట్ బటన్



ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ 'ధురంధర్-2' చిత్రంపై తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. ధురంధర్ ది రివెంజ్ చిత్రం భారతీయ సినిమా గతిని మార్చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక సినిమా కాదని, ఇండియన్ సినిమాకు ఒక 'రీసెట్ బటన్' అని వర్మ అభివర్ణించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఇతర ఫిల్మ్ మేకర్స్‌ను ఉద్దేశిస్తూ వర్మ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "2026 మార్చి 19కు ముందు తీసిన సినిమాలన్నింటినీ మరిచిపోకపోతే ఫిల్మ్ మేకర్స్ మూర్ఖులవుతారు. ఆ తేదీ నుంచి ప్రతి ఒక్కరూ తమ సినిమాలను 'ధురంధర్ 2'తో పోల్చుకోవాలి. లేదంటే దాని అగ్నిలో కాలి బూడిదైపోతారు" అని వర్మ తన పోస్టులో పేర్కొన్నారు.రణవీర్ సింగ్, దర్శకుడు ఆదిత్య ధర్ కాంబోలో ఇంతకుముందు వచ్చిన ధురంధర్ చిత్రం ఎంతటి బ్లాక్ బస్టరో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దానికి సీక్వెల్ గా వచ్చిన ధురంధర్ ది రివెంజ్ మూవీ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా రిలీజై... బాక్సాఫీసు వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. భారతీయ సినీ రికార్డులను తిరగరాసే దిశగా దూసుకెళుతోంది.

## నా ఆస్కార్ కల.. త్రివిక్రమ్‌తోనే సాధ్యం

టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. భవిష్యత్తులో తాను కచ్చితంగా ఆస్కార్ అవార్డు సాధిస్తానని, అది కూడా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలోనే సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన థమన్... ఏఆర్ రెహమాన్ 'స్లమ్‌డాగ్ మిలియనీర్'తో ఆస్కార్ గెలిచి దారి చూపారని, ఆ తర్వాత రాజమౌళి, కీరవాణి 'ఆర్‌ఆర్‌ఆర్'తో దాన్ని మన ముందుకు తీసుకొచ్చారని అన్నారు. వారి స్ఫూర్తితోనే తాను కూడా ఆస్కార్ వేదికపై నిలబడాలని కల కంటున్నట్లు తెలిపారు. త్రివిక్రమ్ ఆలోచనా విధానానికి, ఆయన కథలకు ఆస్కార్ స్థాయి ఉందని ప్రశంసించారు.ముఖ్యంగా త్రివిక్రమ్ వద్ద వందేళ్లపాటు గుర్తుండిపోయేలా ఓ అద్భుతమైన 'రామాయణం' స్క్రిప్ట్ సిద్ధంగా ఉందని, ఆ సినిమాతో తమ ఆస్కార్ కల నెరవేరుతుందనే నమ్మకాన్ని థమన్ వ్యక్తం చేశారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి భిన్న స్పందనలు వస్తున్నాయి. ఆయన



ఆత్మవిశ్వాసాన్ని కొందరు మెచ్చుకుంటుంటే, మరికొందరు మాత్రం అతిశయోక్తి అంటూ సెటైర్లు వేస్తున్నారు. దీంతో ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. త్రివిక్రమ్‌ను తన గురువుగా భావించే థమన్, ఆయనతో కలిసి తన కలను నిజం చేసుకుంటారో లేదో కాలమే నిర్ణయించాలి.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.